# విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

## పత్రికా ప్రకటన

ఆర్.సి.నం.17021(31 )/1/2020, తేది: 12-02-2024

విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థచే నిర్మించబడిన వాణిజ్య సముదాయములు, షాపులు, ఆడిటోరియంలు, ఆఫీసులు మరియు ఖాళీ స్థలములు నెలసరి/సంవత్సరము అద్దె చెల్లింపు ప్రాతిపదికపై ఇచ్చుటకు నిర్ణయించడమైనది. సదరు షాపులను "టెండర్ మరియు బహిరంగ వేలం" పాట ద్వారా నిర్ణయింపబడు ధరకు అద్దెకు ఇవ్వబడును. వీటి యొక్క పూర్తి వివరములు అనగా విస్తీర్ణము, అద్దె, వి.యం.ఆర్.డి.ఎ అప్సెట్ ధర మొదలగునవి వి.యం.ఆర్.డి.ఎ వెబ్ సైట్ **www.vmrda.gov.in** నందు పొందుపరచడమైనది. ఈ షాపులు మరియు వాణిజ్య సముదాయములు యదాతధంగా **3** సంవత్సరముల కాల పరిమితి కొరకు నెలసరి/సంవత్సరము అద్దె ప్రాతిపదికపై వేలం వేయబడును. ఆశక్తిగల వారు, ధరఖాస్తులను వి.యం.ఆర్.డి.ఎ వెబ్ సైట్ నందు గాని లేదా వి.యం.ఆర్.డి.ఎ కార్యాలయము (8వ అంతస్తు) రెవిన్యూ విభాగం నందు గాని పొందవచ్చును, మరియు వారు ధరఖాస్తుతో పాటుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు (VUDA బ్రాంచ్) సిరిపురం లో ధరఖాస్తు రుసుము ఒక్కొంటికి ₹2,000/- లు చలానా రూపములో చెల్లించి, ధరఖాస్తు సొమ్ము(**EMD**) ఒక్కొంటికి ₹20,000/- లు, ది మెట్రోపాలిటన్ కమీషనర్, వి.యం.ఆర్.డి.ఎ, విశాఖపట్నం వారి పేరున డి.డి. తీసుకొని, పూరించిన ధరఖాస్తు, చలానా, డి.డి. లు మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ కార్యాలయములో (8వ అంతస్తు) నందు ***తేది: 13-02-2024 నుండి 21-02-2024*** సాయంత్రము 5:00 గంటలలోపు అందజేయ వలెను. ఎస్సి/ఎస్టి/పిహెచ్ క్యాటగిరి వారు అయినట్లయితే వారి కులము మరియు సంబంధిత ధ్రువపత్రమును జతపరచవలెను.

***బహిరంగ వేలము: తేది:22-02-2024 ఉ॥ 11:00 గంటలకు వి.యం.ఆర్.డి.ఎ. చిల్డ్రన్స్ థియేటర్, సిరిపురం, విశాఖపట్నం.***

12/2/24 PRO.

ok

12/2/24

కార్యదర్శి,

వి.యం.ఆర్.డి.ఎ

12/2/2024

Scanned with OKEN Scanner